ఈనాడు నిజామాబాద్
సోమవారం సెప్టెంబరు 30, 2024

సాయినగర్-3లో వర్షపు నీరు చేరి ఇలా మడుగులా తయారైంది. ఇలాంటివి నగరంలో దాదాపు 200 నుంచి 300 వరకు ఉంటాయి. ఈ కూపాలు దోమలకు స్వర్గధామంలా మారి నగరవాసుల రక్తం తాగుతుండటంతో జబ్బుల బారిన పడుతున్నారు. పారిశుద్ధ్యం పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

ఇందూరుపై డెంగీ పడగ

పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో 226 కేసులు ● ఫాగింగ్ పట్టదు.. నీటి మడుగుల్లో ఆయిల్‌బాల్స్ వేయరు

- అర్సపల్లి 51
- గౌతంనగర్ 43
- దుబ్బ 36
- వినాయక్‌నగర్ 31
- ఏఆర్ నగర్ 25
- చంద్రశేఖర్‌కాలనీ 23
- మాలపల్లి 17

ఈ సంఖ్యలు నిజామాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రాల ర్యాంకులు కావు.. ఆయా యూపీహెచ్‌సీ పరిధిలో నమోదైన డెంగీ కేసులు. పారిశుద్ధ్యం పడకేసిందని చెప్పేందుకు ఇంతకు మించిన సాక్ష్యం అక్కర్లేదు. కలెక్టర్, జిల్లా వైద్యాధికారి మొదలుకొని అంతా ఇక్కడే ఉంటున్నా అధ్వానమైన పరిస్థితి ఉంది. ఏ కాలనీలో చూసినా వైరల్ బాధితులే. నాలుగు నెలలుగా ఎంహెచ్‌వో లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడింది. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నా దోమల మోత ఆగడం లేదు. జిల్లా వ్యాప్తంగా 413 డెంగీ కేసులు ఉంటే ఒక్క నగరంలోనే 226 ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

ఎక్కడ చూసినా వాననీరే..

గతంలో ప్రతి డివిజన్‌లో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేసేవారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నా తీవ్రతను గుర్తించలేకపోతున్నారు. గతంలో ఏ రోజు ఏయే కాలనీల్లో ఫాగింగ్ చేస్తారో వాట్సప్ గ్రూపుల్లో వెల్లడించేవారు. ఇటీవల విస్తారంగా వర్షాలు కురియడంతో ఎక్కడ చూసినా ఖాళీ స్థలాలు చెరువులై దోమలకు ఆవాసాలుగా మారాయి. దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఆయిల్‌బాల్స్ వేయాలి. నీరు ఎక్కువగా ఉన్న చోట గంబూసియా చేపలు వదలాలి. కానీ ఎక్కడా ఆ దిశగా చర్యలు లేవు.

హాట్‌స్పాట్‌లు గుర్తించాం

హాట్‌స్పాట్‌లు గుర్తించాం. ఆ ప్రాంతాల్లో ఏడు రోజులకోసారి, మిగతా ప్రాంతాల్లో పది రోజులకోసారి ఫాగింగ్ చేయిస్తున్నాం. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేస్తున్నాం. **- మకరందు, నగర కమిషనర్**

రాష్ట్రస్థాయి అధికారులు వచ్చినా..

నగరంలో డెంగీ తీవ్రతను గుర్తించి రాష్ట్రస్థాయి అధికారులు క్షేత్ర పరిశీలనకు వచ్చారు. ఆరోగ్యశాఖ రాష్ట్ర సహాయ సంచాలకుడు నాగయ్య, జోనల్ మలేరియా అధికారి సునీల్ నగరంలో పర్యటించారు. బోర్గాం(పి), అర్సపల్లి, దుబ్బ పట్టణారోగ్య కేంద్రాల పరిధిలో సర్వేచేసి సూచనలు చేశారు. డెంగీ రోగి ఇంటి చుట్టుపక్కల 100 ఇళ్ల పరిసరాల్లో దోమల మందు పిచికారీ చేయాలి. ఇరుగుపొరుగు 50 ఇళ్లలో మలాతిన్ స్ప్రే చేయాలి. కానీ, ఇవేవీ చేయడం లేదు. నరగ పాలక సంస్థ, యూపీహెచ్‌సీల సిబ్బంది మొక్కుబడిగా స్పందిస్తున్నారు.



న్యూస్‌టుడే, నిజామాబాద్ వైద్యవిభాగం

వైభవంగా ఊర పండగ

నవీపేట, న్యూస్‌టుడే: నవీపేట, దర్యాపూర్, రాంపూర్‌లో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఊర పండగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేపట్టి జీవాలు బలి ఇచ్చారు. కళాకారులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఊర పండగ నిర్వహించే ప్రాంతాల వద్దకు గ్రామస్థులు భారీగా తరలివచ్చి వేడుకలు తిలకించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వేడుకకు హాజరైన నవీపేట గ్రామస్థులు

అధ్యాపకులు.. మార్గనిర్దేశకులు

జ్యోతి వెలిగిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, చిత్రంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ట్రస్మా ప్రతినిధులు

డిచ్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజ మార్గనిర్దేశకులు అధ్యాపకులేనని ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణలు పేర్కొన్నారు. బర్దీపూర్ శివారులోని బృందావన్ గార్డెన్‌లో ట్రస్మా(తెలంగాణ రికగ్నైజ్‌డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గురు పూజోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు, బీమా తదితర సౌకర్యాలు కల్పించడంపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ... ఎన్నికలప్పుడే రాజకీయాలని, అనంతరం అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలను అసెంబ్లీలో ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి ప్రస్తావిస్తామన్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్, డీఈవో దుర్గాప్రసాద్, ట్రస్మా ప్రతినిధులు రమేష్‌రావు, రాఘవేంద్రరెడ్డి, శేఖర్‌రావు, యాదగిరి, గంగారెడ్డి, అరుణ్, మధు, నరసింహారావు, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

రంగు మారిన నీరు

ఈ చిత్రాన్ని చూస్తే కంటికి పరీక్ష పెట్టినట్టే. ఆకుపచ్చ రంగులో ఉంది నాచు అనుకుంటే పొరపడినట్టే. నిజానికి అవి నీళ్లు. నిజాంసాగర్ జలాశయంలోకి కొత్త నీరు వచ్చి చేరింది. వానాకాలం పంటల సాగు కోసం ఆదివారం విడుదల చేయగా ఆకుపచ్చని రంగులో ఇలా దిగువకు పారుతోంది.

- న్యూస్‌టుడే, నిజాంసాగర్

గేట్ల మూసివేత

శ్రీరామసాగర్, న్యూస్‌టుడే : ఎస్సారెస్పీకి వరద తగ్గుముఖం పట్టింది. శనివారం 16 గేట్లు ఎత్తి మిగులు జలాలను నదిలోకి వదిలారు. ఆదివారం రాత్రి గేట్లన్నీ మూసివేశారు. జలాశయంలో పూర్తి స్థాయిలో 1091 అడుగుల వరకు నీటిమట్టం ఉంది. జల విద్యుత్తు కేంద్రంలో నాలుగు టర్బయిన్ల ద్వారా 36.11 మెగావాట్ల ఉత్పత్తి జరుగుతోందని డీఈ శ్రీనివాస్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను ఆదివారం ఉదయం నాటికి 21.7151 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేసినట్లు వెల్లడించారు.

తప్పిన అద్దె భారం

● మూడుచోట్ల ఆబ్కారీశాఖ ఎస్‌హెచ్‌వో భవనాలు పూర్తి
● నేడు మంత్రి జూపల్లి చేతుల మీదుగా ప్రారంభం

న్యూస్‌టుడే, ఇందూర్ సిటీ

నిజామాబాద్ ఆబ్కారీ శాఖ ఎస్‌హెచ్‌వో కార్యాలయాలు ఏళ్ల తరబడి అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. తాజాగా ఆర్మూర్, భీమ్‌గల్, మోర్తాడ్‌లో భవనాలు పూర్తయ్యాయి. ఎక్సైజ్, పర్యాటక, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు వీటిని సోమవారం ప్రారంభించనున్నారు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, భీమ్‌గల్, మోర్తాడ్ ఎస్‌హెచ్‌వో కార్యాలయాలు ఉండగా ఎక్కడా సొంత భవనాలు లేవు. కిరాయికి తీసుకొని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నుంచి బిల్లులు రాక ఇంటి యజమానుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్నిసార్లు ఉన్న ఫలంగా ఖాళీ చేయాలని ఒత్తిడి వచ్చేది. జిల్లాలో ఐదు ఎస్‌హెచ్‌వోలు ఉంటే మూడు చోట్ల సొంత భవనాలు అందుబాటులోకి రావడంతో ఆ శాఖ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. బదిలీపై జిల్లాకు వచ్చిన డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి చొరవతోనే నిర్మాణాలు త్వరగా పూర్తయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆయన ఇక్కడికి వచ్చారు. అన్నిచోట్ల అద్దె భవనాల్లోనే కొనసాగుతుండటంతో సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. అప్పటికే నిర్మాణాలు ప్రారంభమైన చోట గుత్తేదారులతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయించారు.

మంత్రి పర్యటన ఇలా..

నిజామాబాద్ అర్బన్: జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఉదయం 6కు హైదరాబాద్ నుంచి బయలుదేరుతారు. 9.15కి మోర్తాడ్‌లో, 10.40కి భీమ్‌గల్‌లో, 11.40కి ఆర్మూర్ పట్టణంలోనూ ఆబ్కారీ శాఖ ఎస్‌హెచ్‌వో కార్యాలయాలు ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.45 గంటలకు నిజామాబాద్ - నర్సి, నిజామాబాద్-వర్ని రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2.30కు కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 5.30కు హైదరాబాద్ తిరుగుప్రయాణమవుతారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సైతం పాల్గొంటారు.

విద్యుత్తు అధికారుల పొలంబాట

న్యూస్‌టుడే, నిజామాబాద్ అర్బన్

రైతుల సమస్యలు పరిష్కరించేందుకు విద్యుత్తు అధికారులు పొలంబాట పట్టారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పక్కకు ఒరిగిన స్తంభాలు, వదులు తీగలు ఉంటే వెంటనే సరి చేస్తున్నారు. రైతులు మోటార్లకు ఆటో స్టార్టర్లు ఏర్పాటు చేస్తే వాటి వల్ల తలెత్తే అనర్థాలు వివరిస్తున్నారు. విద్యుత్తు సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచిస్తున్నారు. ఇలాగైతే నియంత్రికలపై భారం తగ్గి మోటార్లు కాలిపోవని వివరిస్తున్నారు. నియంత్రిక చెడిపోతే 1912 నంబరుకు ఫోన్ చేయాలని చెబుతున్నారు. ఫిర్యాదు వెబ్ ఆప్టికేషన్ ద్వారా సంబంధిత అధికారి చరవాణి యాప్‌నకు సమాచారం వెళ్తుంది. సదరు అధికారి పరిశీలించి చెడిపోయిందని నిర్ధరించుకొని ఆ సమాచారం యాప్‌లో నమోదు చేస్తారు. ఇది ఎస్పీఎం అధికారికి వెళ్లగానే వేరే నియంత్రిక తీసుకెళ్లాలని యాప్‌లోనే సమాచారం ఇస్తారు. ప్రక్రియ జాప్యమైతే రైతులు మరోసారి అదే నంబరుకు ఫోన్ చేయొచ్చు.

సాంతంగా మరమ్మతులు చేసుకోవద్దు

వ్యవసాయ నియంత్రికల్లో సాంకేతిక సమస్యలు తలెత్తితే రైతులు సొంతంగా మరమ్మతులు చేయొద్దు. సమాచారం మాకు చేరవేస్తే వచ్చి బాగు చేస్తాం. అనవసరంగా ప్రమాదాలు తెచ్చుకోవద్దు. మా సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు. **- రవీందర్, ఎన్పీడీ సీఎల్ ఎస్ఈ, నిజామాబాద్**

చిన్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం



నియోజకవర్గాల వారీగా వ్యవసాయ కనెక్షన్లు

★ నిజామాబాద్ అర్బన్ : 2,159
★ నిజామాబాద్ గ్రామీణం : 51,050
★ బోధన్ : 29,476 ★ ఆర్మూర్ : 33,986
★ బాల్కొండ : 46,819 ★ బాన్సువాడ : 19,589

ప్రవేశాలకు నేటితో ఆఖరు

నిజామాబాద్ విద్యావిభాగం: జిల్లాలోని ఐటీఐల్లో మిగిలిన సీట్ల భర్తీకి ఐదో దశ ప్రవేశాల ప్రక్రియ గడువు ఈ నెల 30 వరకు పొడిగించినట్లు జిల్లా కన్వీనర్ యాదగిరి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని సోమవారం కళాశాలకు హాజరు కావాలని సూచించారు.

పీట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటరు నమోదు

నేటి నుంచి నవంబరు 6 వరకు గడువు

నిజామాబాద్ కలెక్టరేట్ : నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ - కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పదవీ కాలం 2025 మార్చి 29తో ముగియనుంది. ఆయా స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా రూపొందించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 30 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై నవంబరు 6 వరకు స్వీకరిస్తారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోసం ఫారం-19, పట్ట భద్రుల కోసం ఫారం-18 ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో ceotelangana.nic.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేయొచ్చు. మాన్యువల్‌గా ఆయా ఫారాలు నింపి స్థానిక తహసీల్దార్ కార్యాలయాల్లో ఇవ్వొచ్చు. అక్టోబరు 16, 25 తేదీల్లో ఎన్నికల అధికారులు ప్రకటన జారీ చేయనున్నారు. ఇది వరకు ఓటు నమోదు చేసుకున్న వారు సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే. నవంబరు 29న ముసాయిదా జాబితా ప్రకటించి ఆ రోజు నుంచి డిసెంబరు 9 వరకు స్వీకరిస్తారు. అభ్యంతరాలను డిసెంబరు 25 వరకు పరిష్కరించి అదే నెల 30న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 24,713, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 3,078 మంది ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం ఈ సంఖ్య పెరగనుంది.

బడుల నిర్వహణకు నిధులు

న్యూస్‌టుడే, నిజామాబాద్ విద్యావిభాగం

తొలి విడతలో రూ. 2.36 కోట్లు

బడులు ప్రారంభమై నాలుగు నెలలు కావొస్తున్నా నిర్వహణ నిధులు రాలేదు. ఎట్టకేలకు మొదటి విడత కింద రూ.2.36 కోట్లు(50 శాతం) విడుదలయ్యాయి. త్వరలో రెండో విడత మంజూరవుతాయని అధికారులు చెబుతున్నారు. ఆ డబ్బులొస్తే చిన్నచిన్న మరమ్మతులు చేసుకునే వీలుంటుంది.

ప్రధానోపాధ్యాయులే పెట్టుకున్నారు..

ఈ ఏడాది నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్తు అందిస్తుండటం, సమగ్ర శిక్షా అభియాన్‌లో భాగంగా 2024- 25 సంవత్సరానికి క్రీడా నిధులు మంజూరు చేసింది. స్కావెంజర్లను నియమించుకోడానికి అవకాశం కల్పించడంతో చాలా భారం తగ్గింది. ఇప్పటి వరకు ప్రధానోపాధ్యాయులే సొంతంగా నిధులు వెచ్చించారు. సుద్దముక్కలు, రిజిస్టర్లు, హాజరు పట్టికలు, చార్టులు, పరీక్షల నిర్వహణ, కంప్యూటర్ సామగ్రి, శౌచాలయాల పరిశుభ్రత, తాగునీరు, జాతీయ పండుగల నిర్వహణ, డస్టర్లు, చీపుర్లు, బకెట్లు, సబ్బుల కోసం ఖర్చు చేశారు. జిల్లాలో 1156 పాఠశాలలకు మొత్తం రూ. 4.72 కోట్లు మంజూరు కాగా.. మొదటి విడతగా 50 శాతం విడుదలయ్యాయి. విద్యార్థులు లేని బడులు, మొదటి, రెండో దశలో పీఎంశ్రీ పథకానికి ఎంపికైన వాటికి నిధులు ఇవ్వలేదు.

కేటాయింపులు ఇలా..

విద్యార్థులు		నిధులు (రూ.లల్లో)
1-15	:	12,500
16-100	:	25,000
101-250	:	50,000
251-1000	:	75,000
1000కి పైగా	:	1,00,000

తీర్మానాలతో ఖర్చు చేయాలి

ఇదివరకు ఖర్చుచేసిన, ఇకపై వెచ్చించే వాటికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానాలతోనే చెల్లింపులు చేయాలి. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆయా బడులకు నిధుల కేటాయింపు ఉంటుంది. **- దుర్గాప్రసాద్, డీఈవో, నిజామాబాద్**



యశోద హాస్పిటల్స్
యశోద మెడికల్ సెంటర్
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, హైదరాబాద్ రోడ్, నిజామాబాద్
సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది - సమయం
రక్త సంబంధిత వ్యాధులు: ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం/ పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, మైలోమా, రక్తహీనత, రక్త సంబంధిత వ్యాధులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ అన్ని రకాల బ్లడ్ క్యాన్సర్ సంబంధిత వ్యాధులు	డా॥ కె. కరుణ కుమార్ టీమ్ డా॥ శివ కుమార్ కె MBBS, DNB (Gen. Medicine), DNB (Hematology) అపాయింట్‌మెంట్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	01-10-2024 1వ మంగళవారం ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
జాయింట్ రీప్లేస్‌మెంట్ : రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ పద్ధతి ద్వారా భుజం & మోకాళ్ళ మార్పిడి, భుజం మరియు మోకాళ్ళకు కీ హోల్ సర్జరీ, మోకాళ్ళ లిగ్మెంట్ గాయాలు, భుజం గూడు తప్పుట & కండరం చిరుగు, మృదులాస్థి (కార్టిలేజ్) సర్జరీ, స్టెంసెల్ చికిత్స వ్యాధులు	డా॥ సునీల్ దాచేపల్లి MS (Ortho), MCh (Ortho), MSc (Tr & Ortho, UK), MRCS (Edin), FRCS (Tr & Ortho) సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ షోల్డర్, సోల్ట్స్ మెడిసిన్ & ట్రామా సర్జన్ యశోద హాస్పిటల్స్, హైదరాబాద్	
భుజం & మోకాళ్ళ స్పెషలిస్ట్ కన్సల్టేషన్: భుజం మరియు మోకాళ్ళకు కీ హోల్ సర్జరీ, కంప్యూటర్ నేవిగేషన్ పద్ధతి ద్వారా భుజం మరియు మోకాళ్ళ మార్పిడి, మోకాళ్ళ లిగ్మెంట్ గాయాలు, భుజం గూడు తప్పుట & కండరం చిరుగు, మృదులాస్థి (కార్టిలేజ్) సర్జరీ, స్టెంసెల్ చికిత్స	డా॥ సుభోష్ రావు సంకినేని MS (Ortho) - AIIMS, Delhi కన్సల్టెంట్ షోల్డర్ సర్జరీ, ఆర్థోస్కోపీ & జాయింట్ రిప్లేస్‌మెంట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	02-10-2024 1వ బుధవారం ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
ప్లాస్టిక్ సర్జరీ కన్సల్టేషన్ : భారీ వక్షోజాలు తగ్గించడానికి శస్త్ర చికిత్స, వక్షోజాలు పెంచటానికి శస్త్ర చికిత్స, అసమాన వక్షోజాల దిద్దుబాటు, వక్షోజాల గడ్డలను సవరించుట, వక్షోజాల క్యాన్సర్ చికిత్స, లక్ష సంబంధ వక్షోజాలకి చికిత్స	డా॥ జమ్ముల శ్రీనివాస్ MS, MCh (Burns and Plastic Surgery) కన్సల్టెంట్ ప్లాస్టిక్ & కాస్మెటిక్ సర్జన్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	03-10-2024 1వ గురువారం ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
గుండె వ్యాధులకు కన్సల్టేషన్: పుట్టుకతో వచ్చే గుండెజబ్బులు, హార్ట్ ఎటాక్, అధిక రక్తపోటు, గుండె దడ, ఆయాసం, ఇతర అన్ని రకముల గుండె జబ్బులు కలవారు	డా॥ జితేందర్ జైన్ MD (General Medicine), DM Cardiology (NIMS), FSCAI కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ	
ఆర్థోపెడిక్ / కీళ్ళమార్పిడి కన్సల్టేషన్: మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ సోమేశ్ మంజునాథ్ ఆర్ వి MBBS, MS, DNB Orthopaedics అపాయింట్‌మెంట్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ	
సర్వికల్ & రేడియేషన్ ఆంకాలజీ కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణతులు, గర్భసంచి క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, రెక్టమ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్ మరియు పోస్టేట్ క్యాన్సర్	డా॥ సోమ శ్రీకాంత్ MS, MCh Surgical Oncology, FMAS, FICRS, FAGES, FALS (Oncology) కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	04-10-2024 1వ శుక్రవారం ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
మెదడు, వెన్నెముక, మరియు నరాల వ్యాధులకు కన్సల్టేషన్: మెదడులో గడ్డలు, రక్త స్రావం, చీము గడ్డలు, పక్షవాతం, తలకు గాయం, తల నొప్పి, పార్కిన్సన్, మరియు ఫిట్స్ వ్యాధులకు, వెన్నుపాము గడ్డలు, డిస్క్ సమస్యలు, ఫ్రాక్చర్ మరియు క్లిష్టమైన న్యూరో శస్త్రచికిత్సలు	డా॥ అనంత్ ఈగూర్ MBBS, MS (Osm), M.Ch (NIMS, Gold Medalist) కన్సల్టెంట్ న్యూరోసర్జన్ యశోద హాస్పిటల్స్, బేగంపేట్	
మెడికల్ హెమటాలజీ కన్సల్టేషన్: అసాధారణ మచ్చలు, గడ్డలు, మానని పుండ్లు, రొమ్ములో నొప్పిలేని కణతులు, దగ్గినప్పుడు రక్తం రావడం, ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం / పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, రక్తహీనత, అన్ని రకాల రక్త సంబంధిత వ్యాధులు	డా॥ భాను ప్రకాష్ బండ్లమూడి MD (Manipal), DM (JIPMER) కన్సల్టెంట్ మెడికల్ హెమటో ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
క్యాన్సర్‌వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణతులు, గర్భసంచి క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, రెక్టమ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్ మరియు పోస్టేట్ క్యాన్సర్	డా॥ భరత్ ఎ వాస్తాని MD, DM (Medical Oncology), MRCP-UK (Medical Oncology), ECMO, PDCR కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ & హెమటాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	05-10-2024 1వ శనివారం ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు

అపాయింట్‌మెంట్ కొరకు: 707 570 9496 | 709 368 3939

(c) eenadu

భూమికి పచ్చాని రంగేసినట్లు!

పచ్చని చెట్ల మధ్యలో పల్లె.. ఊరును చుట్టుముట్టుకొని కనుచూపు మేర పచ్చని పంట పొలాలు.. అక్కడక్కడ రైతులు వెళ్లేందుకు పిల్ల బాటలు.. చూడడానికి ఎంతో మనోహరంగా ఉంది కదూ! నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలో తీసిన చిత్రమిది. ఈ గ్రామం ప్రముఖ పర్యాటక ప్రాంతం. ఇటీవల కురిసిన వర్షాలకు గుట్టల మధ్యలో కొలువైన అలీసాగర్ జలాశయం నీటితో తొణికిసలాడుతోంది. ఇక్కడి గుట్టపై నుంచి చూస్తే ప్రకృతి ఒడిలో పల్లె ఒదిగిపోయినట్లు ఆహ్లాదకరంగా ఉంది.

– ఈనాడు, నిజామాబాద్

వైద్యం.. దైన్యం

● ప్రతిపాదనలకే పరిమితమైన దోమకొండ సీహెచ్‌సీ ఉన్నతీకరణ

న్యూస్‌టుడే, దోమకొండ

జిల్లాకేంద్రానికి 20 కి.మీ దూరంలోని దోమకొండలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు ఇక్కడి ప్రజల ఏళ్ల కల. మూడు

దోమకొండలోని సామాజిక ఆరోగ్య కేంద్రం

జిల్లాల సరిహద్దులో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం ఉన్నతీకరణ ప్రతిపాదన మంజూరుకు నోచుకోవడం లేదు. ఎన్నికల సమయంలోనూ ఆయా పార్టీ అభ్యర్థులు ఆసుపత్రి మంజూరు చేయిస్తామని హామీలిచ్చారు. కానీ నేటికీ నెరవేరలేదు.

రూ.45.50 కోట్లతో..

దోమకొండలోని సామాజిక ఆసుపత్రి 1.66 ఎకరాల్లో ఉండగా.. గదులన్నీ గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఉన్నాయి. స్థాయి పెంపునకు స్థలం, భవనం సరిపోదని, ఉన్నతాధికారుల సూచన మేరకు గత పంచాయతీ పాలకవర్గం 1796, 1797 సర్వే నంబర్లలో 4.03 ఎకరాల స్థలం ఇవ్వటానికి తీర్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం షబ్బీర్‌అలీ చొరవతో ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయి. ఆసుపత్రి ఉన్నతీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జూన్‌లో వైద్య విధాన పరిషత్, సర్కారుకు నివేదించారు. ఆసుపత్రి నిర్మాణానికి రూ.43 కోట్లు, వైద్య పరికరాలకు రూ.2.50 కోట్లు మంజూరుకు ప్రతిపాదించారు. ప్రక్రియలో వేగం పెంచితే ప్రజలకు మెరుగైన వైద్యం అందనుంది.

కామారెడ్డికి సిఫార్సు చేస్తున్నారు

- బండారి లక్ష్మీనర్సయ్య, దోమకొండ

రోగులకు అత్యవసరమైతే కామారెడ్డి ఆసుపత్రికి పంపించేస్తున్నారు. స్థాయి పెంచి, ప్రత్యేక వైద్యులను అందుబాటులోకి తేవాల్సిన అవసరముంది.

ఉన్నతాధికారులకు నివేదించాం

- విజయలక్ష్మి, డీసీహెచ్‌ఎస్, కామారెడ్డి

దోమకొండ సీహెచ్‌సీని వంద పడకలకు ఉన్నతీకరించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు నివేదించాం. ఆసుపత్రి ఆవశ్యకత గురించి క్షుణ్ణంగా పేర్కొన్నాం.

ప్రసూతి శస్త్రచికిత్సల్లేవ్

● నవీపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో మూడేళ్లుగా నిలిచిన సేవలు

న్యూస్‌టుడే, నవీపేట

నవీపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో మూడేళ్లుగా ప్రసూతి శస్త్రచికిత్సలు నిలిచిపోయాయి. శస్త్రచికిత్స నిపుణులు, మత్తు వైద్యులు ఇక్కడ లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో పేద కుటుంబాలకు చెందిన గర్భిణులు ఆపరేషన్ నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.వేలల్లో ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది. మరోవైపు స్థానిక సీహెచ్‌సీలో అన్ని వసతులు ఉన్నా అవి నిరుపయోగంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి ప్రసూతి విభాగాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రసూతి శస్త్రచికిత్సల కోసం గర్భిణులు నిజామాబాద్ జీజీహెచ్‌కు రావడం వ్యయ, ప్రయాసలతో కూడుకున్న పని. ఈ మేరకు సీహెచ్‌సీల్లోనే శస్త్రచికిత్సలు చేయాలని 2017లో అప్పటి జిల్లా వైద్యాధికారి భావించారు.



ఏడాది వారిగా చేసిన ఆపరేషన్లు	
2018	337
2019	130
2020	92
2021	7

నవీపేట సీహెచ్‌సీ భవనం

అందులో భాగంగా నవీపేట సీహెచ్‌సీలో రూ.10లక్షల వ్యయంతో ప్రసూతి శస్త్రచికిత్స విభాగం గది, బాలింతల సంరక్షణ కోసం 8 పడకలతో రెండు అధునాతన గదులను కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 2021 వరకు నవీపేట, రెంజల్, ఎడపల్లి, మాక్లూర్ మండలాలకు చెందిన 573 మంది గర్భిణులు నయాపైసా ఖర్చు లేకుండా ప్రయోజనం పొందారు.

వైద్యుల కొరత ఉంది

..కావ్య, వైద్యాధికారిణి, నవీపేట

మత్తు, శస్త్రచికిత్స చేసే వైద్యుల కొరత కారణంగా నవీపేటతో పాటు మరికొన్ని సీహెచ్‌సీల్లో ప్రసూతి శస్త్రచికిత్సలు కొంతకాలం నుంచి నిలిచిపోయాయి. తిరిగి వాటిని ప్రారంభించేందుకు ప్రభుత్వమే ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

బడుల్లో పర్యాటక క్లబ్‌లు

న్యూస్‌టుడే, కామారెడ్డి విద్యావిభాగం

ప్రభుత్వ బడుల్లో పర్యాటక క్లబ్‌ల ఏర్పాటుకు విద్యాశాఖ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడేందుకు, విద్యార్థులకు పర్యాటకంపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతోంది. యువ టూరిజం పేరిట క్లబ్‌లను ఏర్పాటుచేయాలని సర్కారు నిర్ణయించింది. ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో వీటిని నిర్వహించనున్నారు.

ఏర్పాటు ఇలా..

ఏడు నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఉన్న చోట క్లబ్‌లలో సభ్యులుగా చేర్చుతారు. ఒక్కో క్లబ్‌కు ఒక విద్యార్థి బాధ్యత వహిస్తారు. ఒక ఉపాధ్యాయుడు సమన్వయకర్తగా నాయకత్వం వహిస్తారు. బడుల్లో ఆన్‌లైన్ ద్వారా ytc.toursim. gov.in వెబ్‌సైట్‌లో తమ బడుల వివరాలను నమోదు చేసుకోవాలి. పర్యాటక క్లబ్‌ల ద్వారా తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేయనున్నారు. విద్యార్థులతో తమ ప్రాంత పర్యాటక స్థలాలపై విస్తృత ప్రచారం చేయడానికి ఈ క్లబ్‌లు దోహదపడనున్నాయి.



జిల్లా	బడులు	విద్యార్థులు (లక్షల్లో)
కామారెడ్డి	1013	1.20
నిజామాబాద్	1234	1.46

● 'బడుల్లో విద్యార్థులకు చదువుతో పాటు చారిత్రక అంశాలపై పట్టు పెంచేలా విద్యాశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టనున్నాం. పర్యాటక క్లబ్‌లు ఏర్పాటు చేసి దర్శనీయ స్థలాల సందర్శన చేస్తాం. సొంత ప్రాంతాల్లో ఉన్న చారిత్రక సంపదపై అవగాహన కల్పిస్తాం.' అని కామారెడ్డి విద్యాశాఖ సీఎంవో కృష్ణచైతన్య అన్నారు.

'కార్మికులపై వేధింపులు సరికాదు'

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: కామారెడ్డి ఆర్టీసీ డిపోలో కార్మికులపై వేధింపులకు పాల్పడడం సరికాదని ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ జగన్నాథం, న్యాయవాది నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులను ఇబ్బందులు పెడుతున్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధుల కేటాయింపు, సెలవుల మంజూరు విషయంలో డబ్బులు ఇస్తేగానీ పని కావడం లేదని పేర్కొన్నారు. డిపోలో బోరు పాడైందని, సిబ్బంది పదవీ విరమణ కార్యక్రమాలకు నగదు వసూలు చేయడం అన్యాయమన్నారు. ఈ విషయమై ఆర్టీసీ ఎండీకి, రవాణాశాఖ మంత్రితో పాటు విజిలెన్స్‌కి కూడా నివేదించామన్నారు.

మూల మలుపు.. ప్రమాద పిలుపు

బడాపహాడ్ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులు వెంట వెంటనే వచ్చే మూలమలుపుల కారణంగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్ని నుంచి బడాపహాడ్ పుణ్యక్షేత్రానికి 20 కి.మీ ఉంటుంది. ప్రతి శుక్ర, ఆదివారాల్లో వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. వర్ని నుంచి బడాపహాడ్‌కు వెళ్లే మార్గం అటవీ ప్రాంతంలో ఇరుకుగా ఉంది. దీనికితోడు వైడిమల్, సిద్ధాపూర్, జాకోరా, జలాల్‌పూర్, పులిక్యాంప్ మీదుగా క్షేత్రానికి వెళ్లే అటవీ ప్రాంతంలో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా ఒక్కసారిగా వచ్చే మూలమలుపులు ప్రమాదాలకు హేతువులవుతున్నాయి. ప్రతి రెండు వారాలకు సుమారు పది వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. రెండేళ్ల కిందట పుణ్యక్షేత్రానికి రోడ్డు వెడల్పు పనులు చేపడతామని హామీలు ఇచ్చిన నాయకుల మాటలు నీటిమూటలుగానే మారాయని ఆరోపిస్తున్నారు. కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదు. వక్ఫ్‌బోర్డు అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

న్యూస్‌టుడే, వర్ని

కూనీపూర్‌లో..

● రామారెడ్డి పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న పోలీసుల పైనే వరుసగా మారణాయుధాలతో దాడులు చేస్తున్నాడో యువకుడు. ఈయేడు మార్చి నెలలో కత్తితో ఠాణాకు చేరుకున్న సదరు యువకుడు ఠాణాకు రక్షణగా ఉన్న అద్దాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించి కానిస్టేబుల్‌పై కత్తితో దాడి చేశాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించగా చేతికి గాయాలయ్యాయి. ఈ కేసులో యువకుడు జైలు పాలయ్యాడు.

● జైలు నుంచి విడుదలైన యువకుడు సెప్టెంబరు 27న అర్ధరాత్రి పోలీసుస్టేషన్ పైకెక్కి హంగామా సృష్టించాడు. అనంతరం దాడికి దిగగా హెడ్‌కానిస్టేబుల్ కిందపడిపోవడంతో గాయాలయ్యాయి. ఇలా ఒకే వ్యక్తి వరుసగా రెండు సార్లు ఠాణాపై మారణాయుధాలతో పోలీసులపై దాడికి దిగడం జిల్లాలో సంచలనం రేపింది.

రక్షకులు క్షేమమేనా..!

● ఠాణాలకు సొంత భవనాలు లేక పోలీసుల అవస్థలు

న్యూస్‌టుడే, కామారెడ్డి నేరవిభాగం

సమాజంలో ఎక్కడ శాంతి భద్రతల సమస్య తలెత్తినా రక్షణ కల్పించేది పోలీసులే. . కానీ రక్షక భట నిలయాల్లో వారికి రక్షణ కరవైంది. జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఏర్పాటైన పోలీసుస్టేషన్‌లు రక్షణ యోగ్యంగా లేవని సంబంధిత శాఖ అధికారులే పేర్కొంటున్నారు.

అద్దాలే రక్షణగా రామారెడ్డి పోలీసుస్టేషన్

ఇదీ పరిస్థితి..

జిల్లాలో 23 పోలీసు స్టేషన్‌లుండగా కొత్త మండలాల్లో ఏర్పాటైన ఠాణాలకు సొంత భవనాలు లేవు. రామారెడ్డి, నస్రుల్లాబాద్, రాజంపేట, పెద్దకొడప్‌గల్ మండలాల్లో ఇతర ప్రభుత్వ శాఖల భవనాల్లో ఠాణాలు కొనసాగుతున్నాయి. రామారెడ్డి పోలీసు స్టేషన్‌కు కేవలం అద్దాలే రక్షణగా ఉన్నాయి. నస్రుల్లాబాద్ ఠాణా కూడా వరండాలో కొనసాగుతోంది. రాజంపేట, పెద్దకొడప్‌గల్‌లోనూ ఇదే పరిస్థితి. కొన్నాళ్ల కిందట ఏర్పాటైన పల్వంచ, డోంగ్లీ, మహ్మద్‌నగర్ మండలాలకు పోలీసు స్టేషన్‌లు ఏర్పాటు కాలేదు. కొత్త మండలాలకు ఠాణాలు మంజూరు చేసి సొంత భవనాలు కేటాయించాలని కోరుతున్నారు.

రేకుల షెడ్డుతో ఉన్న నస్రుల్లాబాద్ ఠాణా

క్రీడాకారులకు అభినందన

మోపాల్: మంచిప్ప జడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్‌జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల రెజ్లింగ్ పోటీల్లో 40 మంది క్రీడాకారులు సత్తాచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్వర్ణం సాధించిన క్రీడాకారులను ఎంఈవో ఆదివారం గేమ్‌సింగ్ అభినందించారు. అండర్-14, 17 విభాగాల్లో పోటీలు జరగగా 40 మంది గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.

బయటకు రావాలంటే భయం...!

పిట్లం మండలంలోని ఆయా గ్రామాల్లో శునకాల సంఖ్య పెరుగుతోంది. ప్రతి రోజు వీటి బారిన పడి పలువురు గాయాలపాలవుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే చిన్నారులు, వృద్ధులు జంకుతున్నారు. సమస్యను ఎంపీవో యాదగిరి దృష్టికి తీసుకువెళ్లగా... ప్రభుత్వ ఆదేశాల మేరకు వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. న్యూస్‌టుడే, పిట్లం

చేయిచేయి కలుపుదాం.. స్వచ్ఛత పాటిద్దాం

నిజామాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నగరంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆదివారం మానవహారం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో పరిసరాలు, గ్రంథాలయాన్ని శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ సైదా జైనాబ్ తదితరులు పాల్గొన్నారు.

మానవహారంలో పాల్గొన్న వాలంటీర్లు

సాహిత్యంతో సంఘటితం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: సాహిత్యంతో సమాజ సంఘటితానికి పాటుపడదామని సామాజిక సమరసత వేదిక కళా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ అన్నారు. జిల్లాకేంద్రంలో ఆదివారం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. మహనీయుల స్ఫూర్తితో మేలైన రచనలు చేయాలన్నారు. యాదాద్రి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు రంగయ్య మాట్లాడుతూ.. కవితలు సజీవంగా, సమాజ శ్రేయస్సుకు దోహదపడేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో విభాగ్ సహ సంయోజకులు బాలరాజ్‌గౌడ్, గౌరవాధ్యక్షుడు రాంచంద్రం, వేదిక జిల్లా అధ్యక్షుడు అమృత రాజేందర్, కవులు సామల కిరణ్, అంజయ్యగౌడ్, ప్రతినిధులు భూంరెడ్డి, భూపాల్, ప్రశాంత, దత్తురావు, రాజేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కవులను సన్మానిస్తున్న సామాజిక సమరసత వేదిక ప్రతినిధులు

వాడిపోతున్న పత్తి పంటను చూపిస్తున్న రైతులు

అదుపు తప్పితే అంతే..!

పది కాలాల పాటు మన్నాల్సిన ప్రగతి పనులు మూన్నాళ్ల ముచ్చటగా మారాయి. రూ.లక్షల ప్రజాధనం వృథా అవుతోంది. ప్రగతి పనుల నాణ్యత అనతికాలంలోనే తేలిపోతోంది. జిల్లాకేంద్రంలోని సైలన్‌బాబాకాలనీ నుంచి ఉపాధ్యాయకాలనీ వెళ్లేదారిలో సీసీ రోడ్డు ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా గుంతలు ప్రమాదకరంగా మారాయి. ప్రమాద సూచికలు లేవు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

జక్రాన్‌పల్లి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు మండలంలోని పడకల్‌కు చెందిన గోసంగి రిత్విక్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు ఆర్మూర్‌లోని మినీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపారని చెప్పారు. జమ్మూకశ్మీర్‌లోని గాంధీనగర్‌లో అక్టోబర్ 1 నుంచి 5 వరకు నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

కరెంట్ కష్టాలు.. రైతన్నలకు తిప్పలు..

గాంధారి, ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: శనివారం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు నిలిచిన త్రీ ఫేజ్ విద్యుత్తు సరఫరాతో తిప్పారం, బూర్గుల్, తిప్పారం తండా, కరక్‌వాడికి చెందిన పత్తి రైతులు అవస్థలు పడుతున్నారు. గత మూడు రోజుల నుంచి ఎండ తీవ్రత పెరగడంతో పంట వాడిపోతోంది. బోర్లు ఉన్న రైతులు నీరు పారించడానికి రెండు రోజులుగా తిప్పలు పడుతున్నారు. దీనిపై ఏఈ సతీష్‌రెడ్డిని వివరణ కోరగా .. బ్రేక్‌డౌన్ కారణంగా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

SAREES

మావద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

JOBS

Wanted Computer Operator, Preference: Legal Knowledge, Short hand/Type Higher. Contact: 9010492786, Call between 6 PM to 8 PM.

Prakash Hyundai Nizamabad Requires Below Staff: Spares Parts Manager: 5-6 Yrs Exp., Spares Parts Assistant: 2 Yrs Exp., Contact: 9133311667 (Whatsapp), Email: hrprakashyundai@gmail.com

LAXMI-TVS నిజామాబాద్ 2 వీలర్ షోరూంలో పనిచేయుటకు సర్వీస్ అడ్వయిజర్స్, వర్క్‌షాప్ మేనేజర్స్ కావలెను. సాలరీ: 10K-25K. ✆: 9502363435.

TSKC & Career గైడెన్స్ & ప్లేస్‌మెంట్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న Spot Job Mela కోసం స్టార్ పవర్ డిజిటల్ టెక్నాలజీలో టీమ్ లీడర్స్ (3), ప్రాసెస్ అసోసియేటివ్ (30), సిస్టమ్ ఆపరేటర్ (4) కావలెను. తేదీ: 30-09-2024. స్థలం: PG-1 రూమ్, PG బ్లాక్, 10.30 AM. సంప్ర. ✆: 9640011779, 9059344379.

PART TIME JOB: పార్ట్‌టైంగా కేవలం 12 రోజులు పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ స్టూడెంట్స్ కావలెను. ఆసక్తి గలవారు ఆధార్‌కార్డ్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్‌తో నేరుగా సంప్రదించండి. Inter: 400/ Day, Degree: 500/ Day. సం॥ అనఘా లక్ష్మీ షాపింగ్ మాల్, ఆర్.పి. రోడ్, నిజామాబాద్.

న్యూ రాయల్ ఎన్‌ఫీల్డ్ డీలర్‌షిప్ NZB. అనుభవం గల మెకానిక్స్, టెక్నిషియన్స్ కావలెను. సాలరీ 10 వేలు/ 15 వేలు + ఇన్సెంటివ్స్, దేవి ఆటోమొబైల్స్. ✆: 7207013435.

బాన్సువాడ LAXMI TVS నందు పని చేయుటకు అనుభవంగల మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 9550370404.

విక్రమ్ హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సీనియర్ నర్సింగ్ ANM/ GNM స్టాఫ్ డే/నైట్ కావలెను. Call : 6300851096

REAL ESTATE

HOUSE FOR SALE

NZB, **ఖలీల్‌వాడిలో** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదురు సందులో 211 గజాల (హాస్పిటల్) ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 9849172250.

LAND FOR SALE

వర్ని లక్ష్మాపూర్ క్యాంప్: 8 ఎ॥ వ్యవసాయ భూమి అమ్మబడును. దారి, కెనాల్, బోర్లు వసతులు కలవు. సంప్ర॥ 9490508040.

PLOT FOR SALE

For Sale Plat 200 Sq. Yards, NZB. 30 LK only,. Contact: 9490207768.

To Book Your Classified Advertisements Please Call: ✆ 9000566042 ★ GST వర్తించును.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజలనుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

నిజామాబాద్: 9000566042, 8008709958, 9963849851, 9963849825,
బోధన్: 9959097634, ఆర్మూర్: 8008553004
కామారెడ్డి : 8008709960, బాన్సువాడ : 8008709959

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11479

(c) eenadu

నిజామాబాద్

• నిజామాబాద్ అర్బన్ • నిజామాబాద్ రూరల్ • బోధన్ • బాన్సువాడ

ఆత్మీయ సమ్మేళనం

సిరికొండ : సిరికొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన 1982- 83 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తాళ్లరామడుగు రామాలయ ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి పలకలు, నోటు పుస్తకాలు అందించారు. పురుషోత్తంగుప్త, రాజేశ్వర్, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నర్సయ్య తదితరులు ఉన్నారు.

'పాలకవర్గం, సీఈవోలే బాధ్యత వహించాలి'

కోటగిరి : ఎత్తొండ సహకార సంఘం నష్టాల ఊబిలో కూరుకు పోవడానికి పాలకవర్గం, సీఈవోలే బాధ్యత వహించాలని సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. విండో మహాజన సభ ఇన్‌ఛార్జి అధ్యక్షుడు దాసు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. విండో నష్టాల బాట పట్టడానికి గల కారణాలపై చర్చించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసి ఆ ధాన్యాన్ని విండో రైస్‌మిల్లుకు పంపడంతో నష్టాలు వచ్చాయని విండో సీఈవో సంతోష్ సభ్యులకు వివరించారు. నష్టాలపై సహకార చట్టం 51 యాక్టు కింద విచారణకు ఆదేశించగా వచ్చిన నివేదికను తమకు చెప్పాలని, పాలకవర్గం, సీఈవోలే నష్టాలను పూడ్చాలని సభ్యులు డిమాండ్ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

94408 85670
80085 74007
98850 93048

సమస్య: వడ్డేపల్లిలో దోమల బెడద అధికంగా ఉంది. - **గ్రామస్థులు**

దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

సమాధానం: ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' పంచాయతీ కార్యదర్శి రమేష్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన గ్రామంలో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు.

సమస్య: ధర్పల్లి ఎస్సీ కాలనీ సమీపంలోని బైపాస్ రోడ్డులో మురుగు నీరు రోడ్డుపైకి వస్తుంది. -**శ్రీనివాస్, ధర్పల్లి**

సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

-సైపోద్దిన్, కార్యదర్శి

సమస్య: సీతారాంనగర్ కాలనీలో వీధిదీపం వెలగడం లేదు. రాత్రి సమయంలో చాలా ఇబ్బందవుతోంది? - **నాగరాజు, సీతారాంనగర్**

సమాధానం: వీధి దీపం మరమ్మతులు చేయిస్తాం. **- ఇనాయత్, ఏఈ, బల్దియా**

సమస్య: గాజుల్‌పేట, బురుడుగల్లీ, ఖిల్లారోడ్డులో వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. చిన్నారులు పాఠశాలల నుంచి నడిచి రావాలంటే జంకుతున్నారు? **- రాజేందర్, గాజుల్‌పేట**

సమాధానం: కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. **- మహిపాల్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు**

సమస్య: నవీపేట చావిడి సమీపంలో మురుగుకాల్వపై ఏర్పాటు చేసిన నీటి పైపులు లీకేజీ కావడంతో నీరు కలుషితం అవుతోంది. నీరు సైతం వృథాగా పోతోంది. మరమ్మతులు చేపట్టాలి.

-గంగాధర్, గ్రామస్థుడు, నవీపేట

సమాధానం: లీకేజీ అవుతున్న పైపులకు మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశిస్తా. **- రవీంద్రనాయక్, కార్యదర్శి, నవీపేట**

సమస్య: నగరంలోని రాణాగల్లిలో 10 రోజుల క్రితం మురుగు కాలువల పూడిక తీసి ఇప్పటి వరకు తొలగించడం లేదు. సిబ్బంది కి ఫోన్ చేసినా స్పందించడం లేదు.

- రామకృష్ణ, శివాజీనగర్

సమాధానం: త్వరలో పూడికను తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తాం.

- మహిపాల్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు

సమస్య: మారుతినగర్ రోడ్ నం.5లో పార్క్ వద్ద విద్యుత్తు స్తంభం, లైట్లు లేవు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో పాములు తిరుగుతున్నాయి. కనీసం విద్యుత్తు స్తంభం వేసినా కాలనీ అభివృద్ధికమిటీ నుంచి లైట్లు ఏర్పాటు చేసుకుంటాం.

- దేవేందర్ గౌడ్, స్థానికుడు

సమాధానం: మారుతినగర్‌కు వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకుంటాం **- పావని, ఏఈ**

– న్యూస్‌టుడే, ఎడపల్లి, నిజామాబాద్ అర్బన్, నవీపేట, నిజామాబాద్ నగరం, ధర్పల్లి

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏసియన్) ఈనాడు సినిమాలు

స్క్రీన్-1: దేవర పార్ట్-I : 9.10, 12.20, 3.40, 7.00, 10.20(రాత్రి)
స్క్రీన్-2: దేవర పార్ట్-I 10.30
సత్యం సుందరం 10.00(రాత్రి)
స్క్రీన్-3: సత్యం సుందరం: 1.30, 4.30, 7.30
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)
స్క్రీన్-1: దేవర పార్ట్-I : 11.15, 2.50, 6.25, 10.00 (రాత్రి)
స్క్రీన్-2: మత్తు వదలరా-2 12.15, 3.30
దేవర పార్ట్-I 7.10, 10.50(రాత్రి)
స్క్రీన్-3: మత్తు వదలరా-2 12.00, 3.00, 6.10, 9.00 (రాత్రి)
స్క్రీన్-4: సత్యం సుందరం: 11.00, 2.40, 6.20, 10.00(రాత్రి)
దేవి (ఎస్వీసీ): సత్యం సుందరం 10.50, 2.15, 6.00, 9.30(రాత్రి)
నటరాజ్(గీతా ఏసియన్): దేవర పార్ట్-I (హిందీ) 11.00, 2.30, 6.00, 9.30(రాత్రి)
లలితామహల్(ఎస్వీసీ): దేవర పార్ట్-I 11.00, 2.15, 6.00, 9.15(రాత్రి)
విజయ్(ఎస్వీసీ): దేవర పార్ట్-I 10.50, 2.20, 6.00, 9.40(రాత్రి)

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

అసంపూర్తి భవనాలు.. పూర్తయ్యేందుకు ఎన్నాళ్లు?

న్యూస్‌టుడే, బోధన్

ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కొన్ని నిర్మాణాలు చేపడుతుంది. అయితే వాటిని సకాలంలో పూర్తి చేస్తేనే నిర్దేశిత ప్రయోజనం చేకూరుతుంది. కానీ ఆరంభశూరత్వంగా అసంపూర్తి భవనాలు ఉత్సవమూర్తులుగా మారాయి. వాటిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరముంది. అందుకు ఆగిపోయిన, సరిపడా నిధులు మంజూరు చేయించాల్సిన అవసరముంది. నిర్మాణాల్లో జాప్యం వ్యయాన్ని పెంచుతుంది. నానాటికీ పెరుగుతున్న నిర్మాణ సామగ్రి ధరలు నాణ్యతపై ప్రభావం చూపే ఆస్కారముంటుంది. పాత ధరలతో పనులు చేయిస్తే నాణ్యత దెబ్బతింటుంది. కొత్త ధరలు చెల్లించాలంటే సర్కారు ఖజానాపై భారం పడుతుంది. ఈ విషయాన్ని యంత్రాంగం గుర్తించి సకాలంలో నిర్మాణాలు పూర్తవడానికి చొరవ చూపాలి.

పిల్లర్ల దశలో ఆగిన మార్కెట్

బోధన్‌లో ఏడాది కిందట రూ.7.5కోట్ల వ్యయంతో సమీకృత మార్కెట్ నిర్మాణం చేపట్టారు. ఒక అంతస్తుకు సంబంధించిన పిల్లర్లు నిర్మించారు. అంతలో ప్రభుత్వం మారడంతో పనులు నిలిపివేయాలన్న సర్కారు నిర్ణయంతో ఆగిపోయింది. కొద్దిరోజుల కిందట ఆకృతి మార్పు చేయాలంటూ ఆదేశాలిచ్చారు. మార్పు ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరాయి. అనుమతి లభించాల్సి ఉంది. ప్రజారోగ్య డీఈ నగేష్‌ను వివరణ కోరగా.. ఆకృతి మార్పు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు.

15పల్లుగా.. అసంపూర్తిగా

నవీపేట : నవీపేటలో రూ.5లక్షలతో 15 ఏళ్ల కిందట నిర్మించిన వ్యవసాయాధికారి కార్యాలయం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఒక గది, పక్కనే గోదాం నిర్మించారు. నిధుల కొరతతో గోదాంకు షటర్ ఏర్పాటు చేయలేదు. దీంతో కొందరు వ్యాపారులు దాన్ని మేకల కొట్టంగా మార్చారు. అసంపూర్తి పనులకు కావాల్సిన నిధులు విడుదల చేసి వినియోగంలోకి తేవాలని రైతుల ఆకాంక్ష. ప్రస్తుతం రైతువేదికలో కార్యాలయం కొనసాగుతోంది.

నిధుల లేమితో నిలిచిన బడి భవనం

బోధన్ గ్రామీణం : సాలూర మండలం హున్సాలో నిర్మిస్తున్న ఉన్నత పాఠశాల భవనం నిధుల లేమితో పునాది దశలోనే నిలిచిపోయింది. రెండేళ్ల కిందట మన ఊరు- మనబడిలో రూ.కోటి మంజూరు చేయగా పనులు ప్రారంభించారు. బేస్‌మెంట్ వరకు రూ.20లక్షల మేర పనులు చేపట్టిన గుత్తేదారు నిధులు విడుదల కాకపోవడంతో ఏడాదిగా పనులు నిలిపేశారు. ఈ అంశంపై పీఆర్ ఏఈ లిఖితను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు బదులిచ్చారు.

దిష్టిబొమ్మ దహనం చేస్తున్న తెదేపా నాయకులు

కల్తీకి పాల్పడిన వారిని శిక్షించాలి

ఖలీల్‌వాడి, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూను కల్తీ చేయించిన వారిని అరెస్టు చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు దేగాం యాదాగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ చౌరస్తాలో తెదేపా ఆధ్వర్యంలో ఏపీ మాజీ సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. వినోద్‌కుమార్, సత్యనారాయణ, బ్రహ్మానందచారి, నరసింహారావు, ఆనంద్, రాజు, శ్రీనివాసరావు, శంకర్ పాల్గొన్నారు.

పదవీ విరమణ సన్మానం

బోధన్ గ్రామీణం : ఉత్తమ బోధన, పనితీరుతోనే ఉపాధ్యాయులు తగిన గుర్తింపు పొందుతారని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి పేర్కొన్నారు. రెంజల్ మండల ఎంతఃవోగా విధులు నిర్వహిస్తున్న గణేశ్‌రావు పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం బోధన్‌లో నిర్వహించారు. గణేశ్‌రావు దంపతులను సత్కరించారు. ఎంఈవోలు ఆంజనేయులు, నాగయ్య, పీఆర్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని తీర్మానం

సాలూర : హున్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను ఆదివారం సొసైటీ ఛైర్మన్ మందర్న రవి అధ్యక్షతన నిర్వహించారు. సొసైటీల పరిధిలో గోదాముల నిర్మాణం, అర్హులైన సభ్యులకు రూ.2లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని తీర్మానించారు. చెరకు రైతులకు మాఫీ వర్తించేలా చూడాలని తీర్మానించారు. వైస్ ఛైర్మన్ వినోద్‌రావు, కార్యదర్శి హన్మంత్‌రావు పాల్గొన్నారు.

మహాజన సభ

కోటగిరి : కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం విక్రయించిన రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని కోటగిరి విండోసభ్యులు తీర్మానించారు. మహాజన సభ అధ్యక్షుడు సిద్దు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. రూ.2లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేయాలని తీర్మానించారు.

తాహెర్‌కు సత్కారం

నిజామాబాద్ అర్బన్ : రాష్ట్ర ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా సేవలు అందిస్తున్నారు. పార్టీ సభ్యత్వం తీసుకొని 51 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో తాహెర్‌ను ఎమ్మెల్యే భూపతి రెడ్డి సన్మానించారు. మానాల మోహన్‌రెడ్డి, గడుగు గంగాధర్, కేశ వేణు ఉన్నారు

సత్కరించిన వృద్ధులతో ప్రతినిధులు

చర్చిలో వృద్ధుల దినోత్సవం

బోధన్, న్యూస్‌టుడే : రాకాసిపేట సీఎస్ఐ చర్చిలో ఆదివారం వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలోని వయోధికులను సత్కరించారు. సమాజంలో వయోధికులను ఆదరించాలని, గౌరవించాలని చర్చి ఫాదర్ రెవరెండ్ రూబెన్ సూచించారు. అందుకు బైబిలులోని సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు అమృతరావు, స్వామిదాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి గ్రామీణం: బర్దీపూర్‌లోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో పాస్టర్ దినకర్ ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులను సన్మానించారు. పాస్టర్ మాట్లాడుతూ... ఏటా వృద్ధులను గౌరవించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పద్మారావు, జాన్‌సన్, ప్రభాకర్ ఉన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

ఖలీల్‌వాడి : అవుట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయాలని ఆదివారం బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్, సిద్ధి రాములు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు అమలు చేయడంలో వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. రాజేందర్, సయ్యద్, గంగా శంకర్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నిజామాబాద్ వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ఆదివారం దుబ్బ ప్రాంతంలో శాలిని హార్ట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షలు నిర్వహించారు. గుండె వైద్యుడు కూరపాటి కల్యాణ్, క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణుడు డా.కూరపాటి కార్తీక్ పాల్గొని రోగులకు ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వహించారు. ఎక్కువ మంది మధుమేహంతో బాధ పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

వైద్య పరీక్షలు చేస్తున్న శాలిని హార్ట్ ఆసుపత్రి వైద్యుడు కల్యాణ్

భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు

మంగళ్‌పాడ్‌లో..

ఎడపల్లి, రెంజల్, న్యూస్‌టుడే: మంగళ్‌పాడ్‌లో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను ప్రజలు నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రెంజల్, దూపల్లి, బోర్గాం తదితర గ్రామాల్లో ఆదివారం మహాలక్ష్మి తల్లి బోనాల పండుగను నిర్వహించారు. మహిళలు ఊరేగింపుగా మహాలక్ష్మి ఆలయానికి తరలివెళ్లారు. ఈ మేరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

రెంజల్‌లో..

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: బోధన్ మండలం లంగ్డాపూర్‌లో ఆదివారం బోనాల పండుగను నిర్వహించారు. ఏటా వానాకాలం పంటలు చేతికొస్తున్న సందర్భంగా పండగ చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పంటకంతో తయారు చేసిన బోనాలు తీసుకొని శివారులోని పోచమ్మ, మహాలక్ష్మి ఆలయాలకు వెళ్లారు. నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ ఎంపీపీ గంగాశంకర్, శ్రీనివాస్‌పటేల్, నారాయణ, సత్యనారాయణ, గంగాధర్ పాల్గొన్నారు.

బోధన్ గ్రామీణం : బోనాలతో ఆలయాలకు వెళ్తున్న మహిళలు, గ్రామస్థులు

ఊర పండుగ

ముదక్‌పల్లి (మోపాల్), న్యూస్‌టుడే: ముదక్‌పల్లిలో ఊర పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సూదులమ్మ, చిలకలమ్మ విగ్రహాలను కర్రలతో తయారు చేయించి ఊరేగింపుగా వెళ్లి ఆలయాల వద్ద ఏర్పాటు చేశారు. అమ్మవార్లకు నూతన వస్త్రాలు, గాజులు, పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, వీడీసీ ప్రతినిధులు సాయిలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్‌వాయి, న్యూస్‌టుడే : ఇందల్‌వాయి మండలం గన్నారంలో ఆదివారం ఊర పండుగ నిర్వహించారు. ఆరోగ్యంతో పాటు పాడి పంటలు బాగుండాలని మొక్కుకున్నారు. పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

ముదక్‌పల్లిలో..

విజేతలతో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా తదితరులు

జీవితంలో యోగా భాగమవ్వాలి

నిజామాబాద్ క్రీడావిభాగం, వైద్యవిభాగం, న్యూస్‌టుడే: తనువు, మనస్సు ఏకం చేసేదే యోగా అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శివాజీనగర్‌లో మున్నూరుకాపు సంఘంలో ఆదివారం రాష్ట్ర స్థాయి యోగా పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హాజరై సాధకులను అభినందించారు. జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. నిజామాబాద్ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శులు బాలశేఖర్, సంగీత, కృపాకర్, రామ్‌రెడ్డి, నాగోళ్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని బురుడు గల్లీలో ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

'భారాస పనైపోయింది.. భాజపాతోనే పోటీ'

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని, అందుకు మహేష్ కుమార్‌గౌడ్ టీపీసీసీ అధ్యక్షుడు కావడమే ఉదాహరణ అని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్‌లో ఆదివారం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మహేష్‌కుమార్ గౌడ్ తొలిసారి అక్టోబరు 4న నిజామాబాద్‌కు వస్తున్నందున సభ, ర్యాలీ విజయవంతంపై చర్చించారు. భారాస పనైపోయిందని.. భాజపాతోనే పోటీ అని చెప్పారు. పాత కలెక్టరేట్ మైదానంలో సన్నాన సభ ఉంటుందని, అన్ని నియోజకవర్గాల నుంచి కార్యకర్తలను తరలించాలని సూచించారు. అక్టోబరు 7న నిజామాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుపై చేసిన వ్యాఖ్యలను మానాల మోహన్‌రెడ్డి ఖండించారు. నోరు అదుపులో పెట్టుకోవాలని, హద్దు మీరితే సహించమని హెచ్చరించారు. సమావేశంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్, గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాల్‌రాజు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు వినయ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర అధ్యక్షుడు కేశ వేణు, ముప్ప గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి, చిత్రంలో మానాల, తాహెర్ తదితరులు

పాతంగల్ నాయకులతో యెండల లక్ష్మీనారాయణ

కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

పాతంగల్, న్యూస్‌టుడే : లక్ష్యాన్ని మించి సభ్యత్వ నమోదు చేయాలని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పాతంగల్‌కు చెందిన సీనియర్ నాయకుడు హన్మాండ్లు ఇంటి నుంచి మన్‌కి బాత్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి వీక్షించారు. అనంతరం గ్రామంలో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. కార్యకర్తలకు ఇచ్చిన లక్ష్యాన్ని మించి సభ్యత్వ నమోదు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ప్రకాష్, నాయకులు మక్కయ్య, నాగ్‌నాథ్, సాయిలు, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

జక్రాన్‌పల్లి, బోధన్, న్యూస్‌టుడే : భాజపా సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పేర్కొన్నారు. జక్రాన్‌పల్లిలో ఆదివారం నిర్వహించిన సభ్యత్వ నమోదుకు ఆయన హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు సభ్యత్వ నమోదుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. నాయకులు పద్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు. మండలంలోని నల్లగుట్టతండా, నడిమితండాలలో పార్టీ సీనియర్ నాయకుడు కోటపాటి నరసింహనాయుడు పర్యటించి సభ్యత్వ నమోదు చేపట్టారు. బోధన్ శక్కర్‌నగర్ కాలనీలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 112, 113 పోలింగ్ కేంద్రాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

సభ్యత్వ నమోదు కరపత్రాలు చూపుతున్న దినేష్‌కులాచారి

ఆనంద్‌నగర్ కాలనీలో సంచరిస్తున్న కుక్కలు

శునకాలతో బెంబేలు

ఖలీల్‌వాడి, న్యూస్‌టుడే: నగరంలోని పలు కాలనీల్లో శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి. రోజు రోజుకు వీటి సంఖ్య పెరిగిపోగా కాలనీల్లో గుంపులుగా తిరుగుతున్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు, కాలినడకన వెళ్లే వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. దాడి చేసి గాయపరుస్తున్నాయని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నగరంలో 2కే పరుగు

నిజామాబాద్ వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ, మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నగరంలో ఆదివారం 2కే పరుగు నిర్వహించారు. సీనియర్ వైద్యులు జీవన్ రావు, వెంకటరమణ ఆర్ఆర్ చౌరస్తా వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. గాంధీచౌక్, బస్టాండు, ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా ఎల్లమ్మగుట్టలోని మెడికవర్ ఆసుపత్రి వరకు కొనసాగింది. ఒత్తిడి, జీవనశైలి, ఆహారపు అలవాట్లు గుండె వ్యాధులకు కారణమని ఐఎంఏ మాజీ అధ్యక్షుడు జీవన్ రావు తెలిపారు. నిత్యం యోగా, ధ్యానం, 30 నిమిషాల నడక తప్పనిసరి చేయాలని సూచించారు. వైద్యులు సందీప్ రావు, రవికిరణ్, స్వామి, వినయ్‌కుమార్, మేనేజర్ సాయిప్రసాద్ పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న వైద్యులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోటగిరి : కోటగిరి మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థి శ్రీహరి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ మహ్మద్ ముబీన్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడన్నారు. అక్టోబరు 7,8 తేదీల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి జావెలిన్ త్రో పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

నిజామాబాద్ విద్యావిభాగం: విజయ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హన్మిక శనివారం జిల్లా స్థాయిలో నిర్వహించిన 'అడల్ సెన్స్ అవేర్‌నెస్' కార్యక్రమంలో గోడపత్రిక తయారు చేసి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ప్రభాదేవి ఆదివారం ప్రకటనలో తెలిపారు. పాఠశాల కార్యదర్శి అమృతలత అభినందించినట్లు చెప్పారు.

రుద్రూర్, న్యూస్‌టుడే: రుద్రూర్ ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఎస్.విజయశ్రీ, జి.సువేణిలు కుస్తీ పోటీల్లో ప్రతిభ చాటారు. మంచిప్పలో శనివారం నిర్వహించిన కుస్తీ పోటీల్లో వారు జిల్లా స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో శ్రీనివాస్ ఆదివారం తెలిపారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

బోధన్ : బోధన్ సార్వజనిక్ దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆదివారం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని కలిశారు. ఈ మేరకు ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. హైదరాబాద్‌లో కలిసి ఆయనతో మాట్లాడారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మహేష్, పవన్, శ్యామ్, రాజు ఉన్నారు.

దాడి కేసులో ఒకరి రిమాండు

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒకటో ఠాణా పరిధిలో ఓ వ్యాపారిపై బ్లేడుతో దాడి చేసిన వ్యక్తిని రిమాండుకు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని పూసలగల్లీకి చెందిన ఓ వ్యాపారి ఈ నెల 28న నందిపేట్ వెళ్లి తిరిగి బస్సులో నిజామాబాద్ బస్టాండ్‌కు వచ్చారు. బస్సు దిగి బయటకు వస్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బ్లేడుతో దాడి చేసి ఆయన చరవాణిని ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల్లో ఒకరైన ఆర్మూర్‌కు చెందిన షేక్ ఆరీఫ్‌ను బోధన్ బస్టాండ్‌లో అదుపులోకి తీసుకుని చోరీకి గురైన చరవాణిని రికవరీ చేసి రిమాండుకు తరలించామని ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కారు ధ్వంసం

జక్రాన్‌పల్లి, న్యూస్‌టుడే: మండలంలోని అర్గుల్ గ్రామం వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ధ్వంసమైంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి కోరుట్లకు వెళ్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. కారు ముందు భాగ

ఆర్మూర్

• ఆర్మూర్ • బాల్కొండ

రాష్ట్రస్థాయి పోటీ పరీక్ష

ఆర్మూర్ పట్టణం: విద్యార్థుల్లో ప్రతిభా సామర్థ్యాలను పోటీ పరీక్షలు వెలికి తీస్తాయని తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆర్మూర్ పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో దీన్ దయాళ్ స్పార్ష్ యోజనలో భాగంగా రాష్ట్రస్థాయి జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్ష నిర్వహించారు. తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్, ఆర్మూర్ పోస్ట్‌మాస్టర్ కిషన్ నాయక్, డిప్యూటీ పోస్టు మాస్టర్ విజయ్‌కుమార్, కోశాధికారి సురేందర్ పాల్గొన్నారు.

నిండు కుండలా జలాశయం

శ్రీరామసాగర్, న్యూస్‌టుడే: శ్రీరామసాగర్ ప్రాజెక్టు నిండు కుండలా మారింది. 80.501 టీఎంసీల నిల్వ ఉంది. ఆదివారం ఉదయం ఆరు గంటలకు 85 వేల క్యూసెక్కులు వరద ఉండగా 19 వరద గేట్ల ద్వారా 81,234 క్యూసెక్కుల జలాలను నదిలోకి వదిలారు. సాయంత్రానికి వరద చేరిక 44,268 క్యూసెక్కులకు తగ్గింది. దీంతో వరద గేట్లను పదింటికి తగ్గించి 29,678 క్యూసెక్కులు నదిలోకి వదులుతున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ కొత్త రవి తెలిపారు. రాత్రి 10 గంటలకు గేట్లన్నీ మూసివేశారు. కాకతీయ కాల్వ ద్వారా 6800, ఎస్కేప్ గేట్ల నుంచి 1200, లక్ష్మి కాల్వ ద్వారా 150, సరస్వతి కాల్వ ద్వారా 500, వరద కాల్వ ద్వారా 5000, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్) ఈనాడు సినిమాలు

స్క్రీన్ 1 దేవర(పార్ట్-I): 9.30, 4.05, 10.40
మత్తు వదలరా-2 : 1.05, 7.40
స్క్రీన్ 2 దేవర(పార్ట్-I): 11.00, 2.35, 6.10, 9.45
స్క్రీన్ 3 దేవర(పార్ట్-I) : 8.00, 11.35, 3.10, 6.45, 10.20
స్క్రీన్ 4 సత్యం సుందరం: 11.00, 2.40, 6.20, 10.00
ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా..
94939 26837
98666 11160

మక్లూర్ గ్రామీణం: అమ్రాద్ గ్రామంలో పైపులైన్ లీకేజీ అవుతోంది. నీరు రోడ్లపై నుంచి పారుతోంది. **-మోహన్, అమ్రాద్**

సమాధానం: పైపులైన్ లీకేజీకి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **-చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి**

కాలువ శుభ్రం

ఆర్టీసీకాలనీ(మాక్లూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: మానిక్‌బండార్ పరిధిలోని ఆర్టీసీకాలనీలో మురుగు కాలువలు సరిగా లేక మురుగు రోడ్లపై పారుతుందని స్థానికుడు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎంపీవో శ్రీనివాస్ వెంటనే మురుగు కాలువలను శుభ్రం చేయించారు.

ఏర్గట్ల, న్యూస్‌టుడే: తడపాకల్‌లోని శ్రీనివాస్ తన ఇంటి ముందు మురుగు కాలువను శుభ్రం చేయడం లేదంటూ..'మేమున్నాం..మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. పంచాయతీ కార్యదర్శి స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో కాలువను శుభ్రం చేయించారు.

మురుగు తొలగింపు

ఏర్గట్ల: ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన వడ్నాల లక్ష్మణ్ తన ఇంటి చుట్టూ మురుగు నీరు నిలుస్తుందని అనేక సార్లు విన్నవించినా అధికారుల పట్టించుకోకపోవడంతో 'మేమున్నాం..మీకు తోడుగా...' దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన పంచాయతీ సిబ్బంది మురుగు తొలగించారు. శుభ్రం చేశారు.

సమస్య పరిష్కారం

బీమ్‌గల్, న్యూస్‌టుడే: బీమ్‌గల్ పట్టణంలోని దేశ్‌పాండే కాలనీలో ఖాళీ స్థలాల్లో గడ్డి, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. విష పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించారు.

186 గ్రామాలు — 3,48,746 మంది ఓటర్లు

కమ్మర్‌పల్లి గ్రామ పంచాయతీ



సిద్ధమైన తుది ఓటరు జాబితా

గ్రామ పంచాయతీ ఎన్నికలకు అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి అంకం పూర్తయింది. అధికారులు పల్లె ఓటర్ల తుది జాబితాను శనివారం ప్రకటించారు. ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో వార్డుల వారీగా రూపొందించి ఆయా పంచాయతీ కార్యాలయాల్లోని నోటీసు బోర్డులో ప్రదర్శించారు. గతంతో పోల్చితే ఈసారి ఓటర్ల సంఖ్య పెరిగింది.

–న్యూస్‌టుడే, కమ్మర్‌పల్లి

ఓటరు జాబితా రూపకల్పనలో పంచాయతీ అధికారులు, బీఎల్వోలు, ఎంపీడీవోలు ముఖ్య భూమిక పోషించారు. లోక్‌సభ ఎన్నికల ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకొని వార్డుల వారీగా జాబితా తయారు చేశారు. ఈనెల 6వ తేదీన ముసాయిదా జాబితాను ప్రకటించారు. 9వ తేదీన జిల్లా స్థాయిలో, 10వ తేదీన మండలస్థాయిలో వివిధ రాజకీయ పక్షాలతో సమావేశాలు నిర్వహించారు. 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించారు. వాటిని పరిశీలించిన అనంతరం శనివారం తుది జాబితాను ప్రకటించారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని 81 గ్రామ పంచాయతీల్లో 1,41,871 మంది, బాల్కొండ నియోజకవర్గంలోని 105 గ్రామాల్లో 2,06,875 మంది ఓటర్లు ఉన్నారు. రెండు నియోజకవర్గాల్లోని 186 గ్రామాల్లో 3,48,746 మంది ఓటర్లు ఉన్నారు.

పెరిగిన ఓటర్లు

2019 జనవరి 21న మొదటి విడతలో భాగంగా ఆర్మూర్ డివిజన్‌లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఆర్మూర్ నియోజకవర్గంలో 1,25,420 మంది ఓటర్లు ఉండగా ఇప్పుడు వారి సంఖ్య 1,41,871కి చేరింది. 16,451 మంది ఓటర్లు పెరిగారు. బాల్కొండలో 180,448 మంది ఉండగా ఇప్పుడు 2,06,875కు చేరింది. 26,427 మంది ఓటర్లు పెరిగారు. పెరిగిన వారంతా యువత కావడం విశేషం. అదేవిధంగా రెండు నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

రిజర్వేషన్లే అసలు తంటా

2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లను పదేళ్లు కొనసాగించాలని గత ప్రభుత్వం చట్టం చేసింది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రిజర్వేషన్ల అంశం ప్రధానంగా చర్చకు వస్తోంది. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలనే అంశం తెరపైకి రావడంతో ప్రభుత్వం ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

☛ మండలం ✦ పురుషులు ● మహిళలు ✿ ఇతరులు ★ మొత్తం ఓటర్లు

ఆర్మూర్		
✦	19,934	
●	23,548	
✿	1	
★	43,483	

బాల్కొండ	
✦	11,610
●	13,581
✿	0
★	25,191

మాక్లూర్	
✦	18,460
●	21,761
✿	0
★	40,221

నందిపేట్	
✦	26,726
●	31,438
✿	3
★	58,167

భీమ్‌గల్	
✦	17,654
●	20,534
✿	1
★	38,189

కమ్మర్‌పల్లి	
✦	13,504
●	15,773
✿	0
★	29,277

మెండోరా	
✦	9511
●	11,112
✿	0
★	20,623

మోర్తాడ్	
✦	12,404
●	14,533
✿	0
★	26,937

ముప్కాల్	
✦	7334
●	8572
✿	0
★	15,906

వేల్పూర్	
✦	16,704
●	19,865
✿	0
★	36,569

ఏర్గట్ల	
✦	6558
●	7625
✿	0
★	14,183

యోగా పోటీల్లో ప్రతిభ

ఆర్మూర్, న్యూస్‌టుడే: ఆర్మూర్ పట్టణానికి చెందిన శేరు తానియా హిమచల్‌ప్రదేశ్‌లోని మండి జిల్లా స్థాయి యోగా పోటీలో ద్వితీయ స్థానం సాధించారు. జాతీయ యోగాసన క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో 'మండి' జిల్లాకేంద్రంలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో సిల్వర్ పతకం పొందినట్లు తండ్రి శేరు పోశెట్టి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. తానియా ఆ రాష్ట్ర ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు వెల్లడించారు. ఈమె ప్రస్తుతం అక్కడి ఐఐటీల్లో చదువుతోంది.

శేరుతానియా (కుడి నుంచి రెండో వ్యక్తి)

కార్డియాలజిస్ట్‌కు సన్మానం

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్మూర్ నవనాథపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కార్డియాలజిస్ట్ డా.అజీజ్ మహ్మద్‌ను సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, తిరుపతి, ఉదయ్, విజయానంద్, సురేందర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఏర్గట్ల: మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ యువజన సంఘం కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షుడిగా రాజారపు నర్సయ్య, కోశాధికారిగా నరేశ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులను అభినందించారు.

ముగిసిన రాష్ట్రీయ హిందూవాహిని సభలు

నందిపేట్ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిపేట్‌లోని కేదారేశ్వరాశ్రమంలో రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రీయ హిందూ వాహిని సంస్థ సభలు ఆదివారం ముగిశాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన హిందూ సంస్థల ప్రతినిధులు, మఠాధిపతులు, స్వామీజీలు ప్రసంగించారు. అఖండ భారత నిర్మాణానికి కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, దిల్లీ, రాజస్థాన్, హరియాణా, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన కొత్త కార్యవర్గాలను ఎన్నుకున్నారు. అతిథులకు కేదారేశ్వరాశ్రమ వ్యవస్థాపకులు ఆతిథ్యం ఇచ్చి పంపారు.

కేదారేశ్వరాశ్రమంలో రాములు మహరాజ్‌తో సమావేశమైన పీఠాధిపతులు, స్వామీజీలు

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రదర్శన

నందిపేట్ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిపేట్‌లోని ప్రభుత్వ సాంకేతిక కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆదివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక లక్కంపల్లి సెజ్ నుంచి పలుగుట్ట కేదారేశ్వరాలయం వరకు ప్రదర్శన చేశారు. ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. కేదారేశ్వరాలయ పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. రాజ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త లక్ష్మణ్ శాస్త్రి పాల్గొన్నారు.

జర్నలిస్టు కాలనీలో శ్రమదానం

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ కాలనీ..సమైక్య కాలనీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వీధి నెంబర్ 1లో కాలనీవాసులు రెండు గంటలు శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలు, గాజు ముక్కలు తొలగించారు. రోడ్డుపై ఉన్న గుంతలను మొరంతో పూడ్చారు. 64వ వారానికి కార్యక్రమం చేరుకుందని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, భూమన్న, కుమార్, భూమయ్య, శంకర్, సాయన్న, రవి, జీవన్, గోపి, జయరాజ్, రాజు, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహసంబంధాలు మెరుగు

భీమ్‌గల్, న్యూస్‌టుడే: క్రీడలు ఆరోగ్యకరమైన జీవితానికి, మానసిక ఉల్లాసానికి, మంచి భవిష్యత్తుకు, మనోధైర్యాన్ని ఇవ్వడానికి, స్నేహసంబంధాలు పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం భీమ్‌గల్ పట్టణంలోని కృషి ఉన్నత పాఠశాలలో మండల అంతర్ పాఠశాలల క్రీడలను ఆయన ప్రారంభించారు. మార్చ్‌ఫాస్ట్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. కేవలం శరీర దృఢత్వం కోసమే కాదని, జీవితంలో తగిలే ఎదురు దెబ్బలను తట్టుకుని నిబ్బరంగా మనోధైర్యంగా ఉండడానికి ఉపయోగపడతాయన్నారు. మార్చ్‌ఫాస్ట్‌లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలల క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పద్మగంగయ్య ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు పద్మ జగదీష్, క్రీడల కన్వీనర్ డి.స్వామి, మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చౌట్‌పల్లిరవి, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి ఆటలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

దూద్‌గాం(బాల్కొండ), న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని పాలనాధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశించారు. దూద్‌గాం శివారులోని పోచంపాడ్ తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం రాత్రి బస చేశారు. ఆయన ఆదివారం ఉదయం లేచి పరిసరాలు పరిశీలించారు. ఖోఖో ఆడుతున్న క్రీడాకారులతో మాట్లాడారు. రోజూ వ్యాయామం చేయాలని చెప్పారు. విద్యార్థుల ఆటలను తిలకించారు. విద్యార్థుల కోసం తీసుకొచ్చిన పాలలో నాణ్యతను పరిశీలించారు. అలాగే కూరగాయలు చూశారు. గురుకుల పాఠశాల, కళాశాలలో ఉన్న సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. గురుకులాల్లో అన్ని వసతులతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రిన్సిపల్ సురేందర్ తదితరులున్నారు.

ఖోఖో ఆడుతున్న విద్యార్థులతో మాట్లాడుతున్న పాలనాధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు

చౌట్‌పల్లికి ఛాంపియన్‌షిప్

ట్రోఫీని అందిస్తున్న మానాల మోహన్‌రెడ్డి

చౌట్‌పల్లి (కమ్మర్‌పల్లి), న్యూస్‌టుడే: కమ్మర్‌పల్లి మండలస్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల్లో చౌట్‌పల్లి ఉన్నత పాఠశాల ఛాంపియన్‌షిప్ సాధించింది. మార్చ్‌ఫాస్ట్‌తో కలిపి మొత్తం పది పతకాలు సాధించడంతో పాయింట్ల పట్టికలో ముందు వరుసలో నిలిచింది. ఖోఖో, వాలీబాల్, కబడ్డీలో మొత్తం 9 పతకాలు సాధించారు. వీరికి రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి రూ 10 వేల నగదు బహుమతితోపాటు ఛాంపియన్‌షిప్ కప్‌ను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంధ్రయ్య, పీఈటీ నాగేష్‌ను అభినందించారు.

చర్చిలో వృద్ధుల దినోత్సవం

బోధన్, న్యూస్‌టుడే : రాకాసిపేట్ సీఎస్ఐ చర్చిలో ఆదివారం వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలోని వయోధికులను సత్కరించారు. సమాజంలో వయోధికులను ఆదరించాలని, గౌరవించాలని చర్చి పాదర్ రెవరెండ్ రూబెన్ సూచించారు. అందుకు బైబిలులోని సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు అమృతరావు, స్వామిదాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఎంపికలు

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ ఎంపికలు నిర్వహించారు. బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 12వ ఎన్‌సీసీ బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ విష్ణుప్రకాశ్ సూచనలతో ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. రాత, ఫిజికల్ పరీక్షలు జరిపి 15 మంది సీనియర్ డివిజన్ బాయ్స్, 12 మంది సీనియర్ మహిళలను ఎంపిక చేశారు. విద్యార్థులను కళాశాల వైస్ ఛైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, కార్యదర్శి దేవేందర్, కోశాధికారి గంగాధర్, ప్రిన్సిపల్ పాండే తదితరులు అభినందించారు. కార్యక్రమంలో ఆర్మీ నాన్ కమిషన్ అధికారి సుచేదార్ మేజర్ హరిప్రీత్ సింగ్, నాయక్ సుచేదార్ జాస్పల్ సింగ్, కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టెనెంట్ వెంకటేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

భాజపా ఎన్నికల కన్వీనర్ల నియామకం

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్లుగా జెస్సు అనిల్, మల్లికార్జున్‌ను నియమించినట్లు భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు. ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరిని ఎన్‌రోల్‌మెంట్ చేయించి, పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కైజర్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మదన్‌పల్లి(మాక్లూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: మాక్లూర్ మండలం మదన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువు నేర్పిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. చదివిన పాఠశాలకు ఏమైనా చేయాలని నిర్ణయించుకున్నారు. ఒకరినోకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.

మహాజన సభ

ముప్కాల్: రెంజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ ఛైర్మన్ కోమటిశెట్టి గంగాధర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశంలో సొసైటీలో గత ఏడాదిలో జరిగిన వ్యాపారాలు, జమ, ఖర్చుల గురించి చదివి వినిపించారు. సొసైటీ ద్వారా చేయాల్సిన పనుల ప్రణాళిక గురించి చెప్పారు. వైస్ ఛైర్మన్ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్లు ముత్తెన్న, రాజేందర్, బుయ్య రాజన్న, క్యాతం గంగారెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

హాసాకొత్తూర్(కమ్మర్‌పల్లి): హాసాకొత్తూర్‌లో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఏలేటీ గంగాధర్‌ను బాల్కొండ కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యులు ముత్యాల సునీల్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన తల్లి మృతి చెందడంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సయ్య, సుంకెట రవి, గంగారెడ్డి, పడిగల ప్రవీణ్, రేవతి గంగాధర్, బుచ్చెన్న తదితరులు పాల్గొన్నారు.

అవీ...ఇవీ.. అన్నీ

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా విశాలి

ఆర్మూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: నిజామాబాద్‌లో టీఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కాగా సన్మానించారు. ఆర్మూర్ మండలం కోటార్మూర్‌లోని భరత్ చంద్ర పాఠశాల ఉపాధ్యాయురాలుగా గడ్డి విశాలి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కాగా సన్మానించారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న విశాలి

కేఎంసీ ఛైర్మన్‌కు సన్మానం

బషీరాబాద్(కమ్మర్‌పల్లి): బషీరాబాద్‌లో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలెపు నర్సయ్యను మాజీ సర్పంచి సక్కారం అశోక్ ఆదివారం ఘనంగా సన్మానించారు. మండలానికి మూడోసారి ఛైర్మన్ పదవి దక్కడంపై సంతోషం వ్యక్తం చేశారు. రవి, మురళి, శ్రీనివాసు, శంకర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

వీడీసీ అధ్యక్షుడు, కోశాధికారికి..

బాల్కొండ: బాల్కొండ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన కందారపు రమేష్, కోశాధికారి ఆరెపల్లి కుమ్మరి గంగాధర్‌లను చిన్న నాటి స్నేహితులు, పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలిసి ఆదివారం సన్మానించారు. కుందారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం ఏర్పాటుకు సహకారం

రియాజ్ చేతుల మీదుగా పుస్తకాలు అందుకుంటున్న ప్రవీణ్ శర్మ

ఏర్గట్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచేందుకు చిల్డ్రన్ ఎడ్యుకేషనల్ అకాడమీ, బాల చెలిమి సంస్థలు సంయుక్తంగా రాష్ట్రంలోని పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుకు సహకారం అందజేస్తున్నాయి. ఇందులో భాగంగా ఏర్గట్ల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఎంపికైంది. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ప్రవీణ్ శర్మ పాల్గొని, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రియాజ్ చేతుల మీదుగా పుస్తకాలు అందుకున్నారు. బాల చెలిమి గ్రంథాలయాల నిర్వాహకుడు వేదకుమార్, బాల సాహిత్య కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు.

ద్వాదశ దినకర్మ

మంచితనానికి మారుపేరుగా నిలిచి అందరికి ప్రేమ ఆప్యాయతలను పంచి కుటుంబ శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించిన మీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో..
భార్య: పి. రుక్మిణి దేవి
కుమారులు-కోడళ్ళు:
కీ॥శే॥ పెంట గంగాధర్ Rtd A.E, TSNPDCL, టీచర్స్ కాలనీ, ఆర్మూర్
పి. నీలకంఠేశ్వర్-స్వరూప
పి. రాజేశ్వర్-పల్లవి
పి.జగదీశ్వర్-హాలిక
జననం: 20-09-1943, మరణం: 21-09-2024
కూతుళ్లు-అల్లుళ్ళు: కె. ఉమాదేవి-గౌరిశంకర్, ఎల్. భువనేశ్వరి- అరవింద్
మనుమళ్లు: నిశ్చయ్, నిరూప్, వివేక్, ప్రీనీత్, నిఖిల్, అభిల్, ఇశాంత్
మనుమరాళ్లు: హామిజ, అభిజ్ఞ, భవ్య
సమస్త పెంట పరివారము
కార్యస్థలము: తేది: 30-09-2024 సోమవారం మ॥ 12.00 గం॥లకు మా స్వగృహం టీచర్స్ కాలనీ, ఆర్మూర్ నందు జరుగును, సెల్: 9849002944, 9059005281
నోట్: ఇదే కార్డుగా భావించి రాగలరు

(c) eenadu